# ఆసక్తికరంగా ఫుట్‌బాల్ పోటీలు

**బెంగళూరు(క్రీడలు), న్యూస్‌టుడే:** కర్ణాటక యూత్ ప్రీమియర్ లీగ్ ఫుట్‌బాల్ పోటీల్లో మంగళూరు, కిక్ స్టార్ట్ ఫుట్‌బాల్ జట్లు సెమీఫైనల్స్‌కు చేరుకున్నాయి. నగరంలోని అశోక్ నగర్ మైదానంలో ఆదివారం జరిగిన క్వార్టర్ ఫైనల్ పోటీలో మంగళూరు 6-0 గోల్స్‌తో బెంగళూరు ఛాంప్స్ జట్టుపై గెలుపొందింది. విజేత జట్టులో అభినాష్‌సాంగ్లోసమ్ 3 గోల్స్, మహమ్మద్‌అమీన్‌రఫీ, పి.టి.రియా, యశ్విక్ ఒక గోల్ చొప్పున సాధించారు. మరొక పోటీలో కిక్ స్టార్ట్ 3-0 గోల్స్‌తో బీసీ ఫుట్‌బాల్ జట్టుపై నెగ్గింది. రైయాన్, అక్షయ్, ప్రభు ఒక్కో గోల్ సాధించి జట్టు విజయానికి కారకులయ్యారు.




**ఆనందోత్సాహాల్లో ఛాంపియన్ కెప్‌జెమినీ జట్టు సభ్యులు**

## క్రికెట్ టోర్నీ విజేత కెప్‌జెమినీ జట్టు

**బెంగళూరు(క్రీడలు):** సత్వ గ్లోబల్‌సిటీ-2023 ఆధ్వర్యంలో నిర్వహించిన తొలి క్రీడోత్సవాల క్రికెట్ టోర్నమెంటులో కెప్‌జెమినీ జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. ఆదివారం ముగిసిన రెండు రోజుల ఈ క్రికెట్ పోటీల్లో 14 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్ పోటీలో కెప్‌జెమినీ జట్టు ప్రత్యర్థి డిమాగ్‌ఏఐ జట్టుపై గెలుపొందింది. ముగింపు వేడుకల్లో సత్యగ్రూపు ముఖ్యులు సంజయ్‌అగర్‌వాల్, శివం అగర్‌వాల్, క్రికెటర్ డేవిడ్‌జాన్సన్ పాల్గొన్నారు.